## ప్రభుత్వానికి తొత్తుగా మారిన వారిని శాసనమండలికి పంపుతారా!



2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 24, మే 2024 పేజీలు: 04

## అన్యాయాన్ని ప్రశ్నించి.. ప్రజల పక్షాన పోరాడినందుకే..

# నాపై కేసులు



### పదేళ్ల యువత, మహిళలు, అన్నివర్గాల ప్రజల కోసం ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేశా..



- అధికారం, పదవులు లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపినోడిని..
- అధికారం తోడైతే ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవాలి..
- తప్పుడు ఆరోపణలు నిరూపిస్తే ఎన్నికల నుండి తప్పుకుంటా..
- బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్‌దే..
- పేపర్ లీకులు చేసి, 2కోట్ల ఉద్యోగాలిస్తామని మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు..
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న..

➤ వివరాలు 02లో..

## ఆపన్నహస్తం అందించి

# ఆదుకోండి..

98485 50569



- పక్షవాతంతో బాధపడుతూ సాయంకోసం వేడుకుంటున్న జర్నలిస్ట్ బాబా..
- తినేందుకు తిండి, ఉండేందుకు ఇల్లులేని దౌర్భాగ్యం..
- దాతల సాయం కోసం ఎదురుచూపులు..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రానికి చెందిన బాబా అనే జర్నలిస్ట్ గత ఆరు నెలలుగా పక్షవాతం బారినపడి తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నారు. గ్రామంలో తినేందుకు తిండి లేక ఉండేందుకు ఇల్లు లేక వైద్యం చేయించుకునేందుకు డబ్బులు లేక దినసరి సపర్యలు చేసేందుకు తల్లిదండ్రులు కూడా లేకపోవడంతో ఆయన పరిస్థితి తీవ్ర దుర్భిక్షంగా మారింది. దాతలు సాయం చేస్తే తప్ప ఆకలి బాధ తీరకపోవడంతో పాటు వైద్యం చేయించుకుని పరిస్థితి కూడా లేకుండా పోయింది. బాబా దీన పరిస్థితిని తెలుసుకున్న కొందరు జర్నలిస్టులతో పాటు మూసాపేట గ్రామంతో పాటు చుట్టుపక్కల తెలిసినవారు వారికి తోచిన సాయాన్ని ఆయనకు గూగుల్ లేదా ఫోన్ పే నంబర్ (9848550569)కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తున్నారని బాధితుడు తెలిపాడు.







## అన్యాయాన్ని ఎదిరించి.. ప్రజల పక్షాన
# పోరాడినందుకే నాపై కేసులు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 23:**

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని స్థానిక రామా ఉపేందర్ ఫంక్షన్ హాల్లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (అలియాస్ చింతపండు నవీన్ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల నుండి యువత కోసం, మహిళల కోసం, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని క్యూ న్యూస్ చానల్ పెట్టి ప్రజల పక్షాన ప్రజా గొంతుకై గత ప్రభుత్వంపై ప్రశ్నించినందుకే వంద రోజులు జైల్లో పెట్టి, 72 అక్రమ కేసులు బనాయించిన జరవకుండా దడవకుండా కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి కార్యకర్తగా తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి నేను చేసిన ఈ ప్రయత్నం మీ అందరికీ తెలుసన్నారు. అంతేకాకుండా 37 జీవో తెచ్చి పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగుల పొట్టలు కొట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా నాపై విమర్శలు చేస్తున్నవారు ఆ విమర్శలను నిరూపిస్తే తాను ఎన్నికల నుండి తప్పుకుంటానని ఎన్నికల ముందు చేసిన ఓపెన్ ఛాలెంజ్ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలలో క్యూ న్యూస్ అంటే ఒక భరోసా ఒక నమ్మకం అనేది రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. నాకు ఎటువంటి అధికారం లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కారం మార్గం చూపునోడికి అధికారం తోడైతే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. రాకేష్ రెడ్డి వరంగల్ టౌన్ కు తప్ప ఎవరికి తెలియదని అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకై ప్రజల పక్షాన పోరాటం చేస్తే నాపై గత ప్రభుత్వం 72 కేసులు పెట్టిన వంద రోజులు జైల్లో పెట్టిన అవి ప్రజల కోసం తప్ప నా స్వార్థం కోసం నా సొంత ప్రయోజనాల కోసం పెట్టిన కేసులు కావన్నారు. సికింద్రాబాద్ ప్లాట్ ఫారం మీద చాయ్ అమ్ముకునే వ్యక్తిని నేడు ఈ స్థాయికి నన్ను తీసుకువచ్చారంటే మీ ఆదరాభిమానాలు ఆశీర్వాదాలేనని అన్నారు. ఈ క్రమంలో ఝాన్సీ రెడ్డిని ఎన్ని ఓట్లు వేపిస్తారని ముఖాముఖి అడుగగా అందుకు వారు పదివేల పైచిలుకు ఓట్లు వేయిస్తామని అనడంతో, అందుకు తీన్మార్ మల్లన్న ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలను ఉద్దేశించి మీ నియోజకవర్గంలో మీకు ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా మీ ముందు వాలి సహకరిస్తానని అన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన, ఎన్ని అక్రమ కేసులు బనాయించిన మీ తీన్మార్ మల్లన్న ఏనాడైనా తలవంచిండా, పోరాటం ఆపిండా పోరాటం ఆపలే, తలవంచుకోలే ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకత్వానికి, పట్టభద్రులకు ఒకటే మాట చెబుతున్న తీన్మార్ మల్లన్న మీ బిడ్డగా మీ కష్టాలను తీర్చేందుకు మీ ముందుకు వచ్చా మీ అందరిని చూస్తుంటే మీ ఆదరాభిమానాలను స్వయంగా వింటుంటే కేసీఆర్, కేటీఆర్ తాతలు ముత్తాతలు వచ్చి ఆపిన తీన్మార్ మల్లన్న గెలుపు ఆగదని అన్నారు.. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు మల్లన్న పై పెట్టిన కేసులు అన్ని ప్రజల కోసం కొట్లాడితే పెట్టిన కేసులే తప్ప మల్లన్న స్వార్థం కోసం,సొంత ప్రయోజనాల కోసం పెట్టిన కేసులు కావన్నారు. కష్టకాలంలో సామాన్య ప్రజలను, విద్యార్థులను అన్ని విధాల ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మల్లన్న తన యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమే అని కొనియాడారు . పట్టభద్రులంతా రెండు పక్కన ఒకటి చేర్చి ప్రాధాన్యతనిచ్చి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హనుమా%శీ%డ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, జాటోత్ నెహ్రూ నాయక్, నరుకుటి గజానంద్, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, హనుమా%శీ%డ్ల దేవేందర్ రెడ్డి, ముత్తినేని ప్రకాష్, మెరుగు మల్లేశం గౌడ్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి, నియోజకవర్గం మండలం అధ్యక్షులు,కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.

# ప్రభుత్వానికి తొత్తుగా మారిన వారిని శాసనమండలికి పంపుతారా!

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 23:**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ కేంద్రంలోని స్థానిక పిఎస్ఆర్ స్కూల్ గ్రౌండ్ లో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీష్ రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, పెద్ది సుదర్శన్ రెడ్డి,హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే సంజయ్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ బాబు, హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి కోచింగ్ సెంటర్ ను నిర్వహించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించానన్నారు.ఈ ఎన్నికల్లో మన అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపిస్తే ఎంపీ తో సమానంగా నిధులు వస్తాయని ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలు నాకు ఫోన్లు చేసి తీన్మార్ మల్లన్న గెలిస్తే సగం నిధులు మాకు ఇయ్యమని బ్లాక్ మెయిల్ చేస్తారని నాకు చెబుతున్నారని అన్నారు. అంతేకాకుండా గెలిస్తే మా పరిస్థితి ఏమిటనిఅంటున్నారని అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్ నిర్వహించి రానున్న రోజుల్లో మరో ఐదు వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. అనంతరం వరంగల్ ఖమ్మం నల్గొండ బి



ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనమండలి సభ అంటే పెద్దల సభ అని మోసగాళ్లను మాయగాళ్లను ఈ సభకు పంపరని అన్నారు. మార్పు కోరి ఏరికోరి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఎన్నికల ముందు ఇచ్చిన జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ,వేశారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రశ్నించి సీఎం రేవంత్ రెడ్డిని నిగ్గదీసి అడుగుతాడ అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పుడే ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని రాకేష్ రెడ్డి అన్నారు.. ఐదు నెలలు గడుస్తున్న మీ అందరి సమస్యల పైన తీన్మార్ మల్లన్న ఏ ఒక్క రోజైనా ప్రశ్నించాడు అని అన్నారు. ప్రభుత్వానికి తొత్తుగా మారిన వారిని శాసనమండలికి పంపుతారా, ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిని పంపుతారా మీరే ఆలోచించాలని పట్టభద్రులను కోరారు. నన్ను గెలిపిస్తే ఓరుగల్లు గెలిచినట్లు, ఓడిపోతే మనమందరం ఓడిపో యినట్లు అన్నారు. నిరుద్యోగులకు సమస్యలు ఎదురైనప్పుడు వారికి అండగా ఉన్నానని, వరంగల్లో లైబ్రరీలో కుర్చీలు, ఫ్యాన్లు లేకపోతే సమకూర్చాలని అన్నారు. అంతే కాకుండా కాకతీయుల పూర్వ వైభవాన్ని చాటేం దుకు ప్రతి సంవత్సరం హైదరాబాద్ చారి కాంపౌండ్‌లో సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నానని అ న్నారు. సేవా దృక్పథం ఉన్న వ్యక్తిగా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రతిపాదించిన వ్యక్తిగా మీ ముందుకు వచ్చానని మీరు ఆశీర్వదించి గెలిపిస్తే నేను గెలిస్తే మీరు గెలిచినట్లేనని అన్నారు. నేను గెలవ గానే నాకు ఇచ్చే గౌరవ వేతనం రెండు లక్షల రూపాయలను తీసుకోకుండా గ్రంధాలయాలలో నిరు ద్యోగ యువతకు అందజేస్తానని వారిని ఆదుకుంటానన్నారు.. పోలింగ్ కేంద్రంలో ని బ్యాలెట్ పేపర్లో ఉన్న మూడు నెంబర్ ప్రక్కన ఒకటో నెంబరు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరో ముఖ్య అతిథి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ..మీ మీటింగ్ చూసి న తర్వాత మీ ఆదరాభిమానాలను చూస్తుంటే రాకే ష్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని అన్నారు. మిమ్మల్ని అందరిని చూస్తుంటే ప్రశ్నించే గొంతు గెలవాలి, బిఆర్ఎస్ గెలవాలని మీరంతా కోరుకుంటున్నారన్నారు.వంద రోజులైన ఆరు గ్యారెంటీలకు దిక్కు లేక అన్ని మోసాలే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అని ఆరు నెలలు గడుస్తున్న ఒక్క నోటిఫికేషన్ ఇచ్చారా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. టెట్ ఫీజులు 2000 లకు కంచి విద్యావంతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాద అని అన్నారు. జర్నలిస్టులకు 100 కోట్లు ఇస్తానని 100 రూపాయలైనా ఇచ్చాడా అని విమర్శించారు.కేసిఆర్ పాలనలో 24గంటల విద్యుత్ అందిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోతల కరెంటుగా మారి 14 గంటలకే పరిమితమైన అస్తవ్యస్తమైన కరెంటు ఇచ్చేది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. నీవు అధికారంలోకి నీ పాలన ఏమిటో అని,చేతగాని ప్రభుత్వమని అర్థమవుతుందన్నారు. బిజెపి పాలనలో పేదలు పేదలుగానే మిగిలిపోయారని అదానీ అంబానీలు మాత్రమే కోట్లకు పడగలెత్తారని డీజిల్, పెట్రోల్ గ్యాస్ ధరలు పెరిగాయే తప్ప తెలంగాణకు ఒనగూరిందేమీ లేదన్నారు.తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ఆకాంక్ష కొరకు పోరాడిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని దీన్ని రక్షించుకోవాల్సిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఆలోచించాలని పట్టభద్రులను కోరారు. తప్పిపోయి కాంగ్రెస్ ఓటు వేస్తే మోసాలకు వేసినట్లు వారికి మద్దతు తెలిపినట్లు అవుతుందని అన్నారు.. నాలుగు రోజులు కష్టపడితే వచ్చే ఐదు సంవత్సరాలు మీకు అండగా ఉంటామని అసెంబ్లీ శాసనమండలిలో మీ పక్షాన ప్రశ్నించే గొంతుకై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. విద్యావంతుడు వినయ శీలి రాకేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,హనుమా%శీ%డ్ల ప్రదీప్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, కర్నె నాగరాజు, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, వీరభద్రరావు, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ద్వారా బెస్ట్ అవేలేబుల్' పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి

**అచ్చంపేట ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆర్.భరత్ మే 23:**



2024-25 విద్యా సంవత్సరానికి గాను నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన గిరిజన బాల బాలికల నుండి 'బెస్ట్ అవేలేబుల్' పాఠశాల యందు అడ్మి షన్ కోసం దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగర్ కర్నూల్ జిల్లా కమలాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. 3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతి విద్యార్థి ని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో 3వ తరగతి 10 సీట్లు, 5వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతి 4 సీట్లు, మొత్తం 20 సీట్లు కేటాయించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా వాసి వారై, గిరిజన తెగలకు చెందిన (లంబాడి, చెంచు, ఎరుకల మొదలగు వారు విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రింది ధృవీకరణ పత్రాలతో దర ఖాస్తు చేసుకోవాలని తెలి పారు. గ్రామీణ ప్రాంతం వారికీ సంవత్సర ఆదాయం 1లక్ష 50వేలు, పట్టణ ప్రాంతం వారికీ 2లక్షలు ఆదాయం మించ కూడదు. దరఖాస్తులకు మే నుండి స్థానిక జిల్లా గిరిజన అభి వృద్ధి అధికారి కార్యాలయం, మన్ననూర్, నాగర్ కర్నూల్ జిల్లాలో దరఖాస్తు లభించును. దరఖాస్తు సమర్పించుటకు చివరి జూన్ 06 పూర్తి చేసిన దరఖాస్తులను, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కార్యాలయం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ బిల్డింగ్, మొదటి అంతస్తు రూమ్ నెం. ఎఫ్.27 వద్ద, సమర్పించి, రశీదు పొందాలని ఆయన తెలిపారు.



# పట్టణ బి.సి సంఘ అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 23:**

సినాప్స్ కాలేజీలో జరిగిన నా యొక్క జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బి.సి సంఘం నాయకులు పోలగాని వెంకటేష్, చిలకల మురళీ యాదవ్, రాయించు నరసింహ, దాసరాజు జయరాజు, బంటు కవిత, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, అంజయ్య, కె.పి రాజు, కాలేజీ కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మరియు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ వందనాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు చేగొండి మురళీ యాదవ్ మిర్యాలగూడ బి.సి సంఘం నాయకులు.





## విశ్రాంతి ఉద్యోగుల పట్టభద్రుల ఓటు

# బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికే

- బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విశ్రాంత ఉద్యోగులను కోరిన యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 23 :**

విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, యువనేత నల్లమోతు సిద్ధార్థ, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి రిటైర్డ్ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 27న జరగనున్న ఎమ్మెల్సీ పట్టుభద్రుల ఉప ఎన్నికలో వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విశ్రాంత ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పశ్య శ్రీనివాస్ రెడ్డి, గుడిసె దుర్గా ప్రసాద్, రఘుమా రెడ్డి, వల్లపు రామస్వామి, వీరా నాయక్, ఎం.డి షోయబ్, ఘంట శ్రవణ్ రెడ్డి, పందిరి వేణు, గుండెబోయిన చందు యాదవ్, మౌజం అలీ, హబీబ్, దయాకర్ రెడ్డి, అలగుబెల్లి వెంకట్, తీరాందాస్ విష్ణు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బూనీలా సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన రథోత్సవ కార్యక్ర మంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారు ఆశీనులైన రథోత్సవాన్ని లాగుతూ భక్తులతో పాటు ముందుకు కదిలారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా భక్తులు చేపట్టిన భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కాసేపు స్వామి వారి గీతాలాపనతో భజన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభినందించారు. ఈనెల 18, 19, 20 తేదీలలో గోవా రాష్ట్రంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 4 దేశాలకు సంబంధించి 28 రాష్ట్రాల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నట్లు మాస్టర్ మహేష్ తెలిపారు. 1200 మందిలో అండర్ 14,అబోవ్ 14, అండర్ 21, అబోవ్ 21, విభాగాలలో విద్యార్థులు వినయ్ కుమార్, శివప్రసాద్, తరుణ్, మహేష్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని మాస్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థులను గోల్డ్ మెడల్, ప్రశంసపత్రాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఈ చిన్నారులు నిరూపించారని విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రేవల్లి మండల నాయకుడు జయపాల్ రెడ్డి, మాస్టర్ మహేష్ విద్యార్థులు ఉన్నారు.



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 24, మే 2024





# చారిత్రక పాలిటెక్నిక్ కళాశాలను అన్ని విధాలా బాగు చేసుకుందాం

- **మార్నింగ్ వాక్‌లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

చారిత్రాత్మక కట్టడమైన పాలిటెక్నిక్ కళాశాలను అన్ని విధాలుగా బాగు చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ వాసులను కలిసి మాట్లాడారు.పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పురాతన బావికి జాలి ఏర్పాటు, ఉదయపు నడక కోసం వాకింగ్ ట్రాక్, రాత్రి సమయంలో కళాశాల ఆవరణలో పూర్తిగా చీకటి ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పట్టణ వాసులు పేర్కొనడంతో స్పందించిన ఎమ్మెల్యే హైమాస్ట్ లైట్లు సైతం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పరిశీలించారు.కళాశాల పటిష్టత నిర్మాణాల కోసం మంజూరైన నిధులను వెనక్కి వెళ్ళకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి నిలుపుదల చేశామని ఆ నిధులతో కళాశాలను పూర్తిస్థాయిలో పటిష్టపరచుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మార్నింగ్ వాక్ లో ఎంఎల్ఏ పట్టణ వాసులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు సరదాగా క్రికెట్ మ్యాచ్, ఫుట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆటలు ఆడారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, బ్రహ్మం చారి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎల్ ఎన్ రమేష్, బొంబాయి మన్నెంకొండ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మాన్ ఊరేగింపు వేడుకల్లో ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి

**దామరచర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 23:**

దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన మాన్ ఊరేగింపు వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి, ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు ఈ కార్యక్రమంలో డీ.సీ.సీ.బీ శంకర్ నాయక్, మాజీ టీ.పీ.సీ.సీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్, ఎం.పీ.పీ నందిని రవితేజ, కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ జయంతి

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి భామిని రఘుపతి:**

సంగారెడ్డి జిల్లాలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యం లో 2568/-వా గౌతమ బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ స్టడీ సర్కిల్ చైర్మన్ రామారావు సార్""ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు:-పంబల్ల దుర్గాప్రసాద్"ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి:- ఈదులకంటి ప్రసాద్""కొండాపూర్ మండల్ అధ్యక్షులు:-మోహన్ రాజ్' కంది మండల్ అధ్యక్షులు:-కలివేముల బాలు"" మరియు వివిధ సంఘాలు పాల్గొనడం జరిగింది.





# యువత సన్మార్గంలో నడవాలి

- **తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలి**
- **క్రికెట్ క్రీడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండలం సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులు వెంకటమ్మ,సాయిరెడ్డి ల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో క్షణక్షణం చాలా విలువైనదని యువకులు విలువైన సమయాన్ని బంగారు భవిష్యత్తు కోసం కేటాయించాలని, ఉన్నతమైన చదువులు, క్రీడల తోపాటు తల్లిదండ్రులను దైవంగా భావించి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని గెలిచినవారు ఓడినవారు ఎలాంటి బావోద్వేగాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువకులు చెడు మార్గాలకు ఆకర్షితులవ్వకుండా ఉన్నతమైన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, ఖిల్లాగణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ మిర్యాలగూడ రాక

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 23:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో రాష్ట్రంలోనే మాదిగ ఉప కులల విద్యార్థులు ఎంతో మంది అమరులయ్యారని గత ప్రభుత్వం మాదిగ ఉప కులాలను మోసం చేసిందని మహాకూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్ ఆరోపించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో మంద శ్రీను ఆధ్వర్యంలో మహాకూటమి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహా కూటమి నాయకులు మాట్లాడుతూ శుక్రవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల మహాకూటమి నాయకుల సమీక్ష సమావేశం నిర్వహణ జరగనుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహాకూటమి రాష్ట్ర చైర్మన్ శ్రీ పోకల కిరణ్ కుమార్ హాజరుకానునట్లు పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లాల్లో దళిత బహుజనులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ నాయకులు బొంగరాల వెంకటయ్య, మహాకూటమి జిల్లా నాయకులు తలకొప్పుల సైదులు, అలంపల్లి నాగేశ్వరరావు, గూడపూరి కిరణ్, అలంపల్లి వసంత్, ఎద్దు ప్రవీణ్, సురేష్, చింతలచేరి మురళి, పరంగి సురేష్, నూకపంగా సైదులు పాల్గొన్నారు.